మైనార్టీ గురుకులంలో మోడల్ క్లాస్

ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన క్లాస్ రూమ్

తిమ్మాపూర్, జూలై 8: నూతనంగా గురుకుల పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు ఆహ్లాదంగా ఉండడం కోసం తరగతి గదిని ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు మండల కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సంపత్. పలు రకాల ఆర్ట్స్ డిజైన్స్ వేసి అద్భుతంగా తీర్చిదిద్దిన తరగతి గదిని సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో స్కూల్ కోఆర్డినేటర్ మహీధర్ స్వామి, ఆర్ట్ టీచర్ రేవోజు స్వామి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మెన్నేని హరిత భర్త: వెంకటేశ్వర్రావు, R/o. పత్తిపాక, మం॥ధర్మారం జిల్లా పెద్దపల్లి గారు కరీంనగర్ పట్టణంలోని తీగలగుట్టపల్లి లో ప్లాట్ నెం. 636, సర్వేనెం. 239/ఇ, విస్తీర్ణం: 122.22 చ.గ.లలో గృహనిర్మాణం చేయుటకు లోను నిమిత్తము "TATA CAPITAL HOUSING FINANCE LTD" కరీంనగర్ బ్రాంచ్ గారిని సంప్రదించినారు. లోగడ మెన్నేని హరిత గారు ఇట్టి ప్లాటును తోట నాగేశం S/o. భూమయ్య R/o. ఐత్రాజుపల్లి , మం॥ సుల్తానాబాద్ జిల్లా పెద్దపల్లి గారి నుండి రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 12775/2021 ద్వారా ఖరీదు చేసినారు. ఇట్టి డాక్యుమెంటు యొక్క ఒరిజినల్ లింకు డాక్యుమెంట్లు రిజిష్టర్డ్ మార్టగేజ్ డీడ్ నెం. 199/2009 మరియు ఒరిజినల్ రిజిష్టర్డ్ మార్టగేజ్ రిలీజ్ డీడ్ నెం. 6063/2012 గలవి పోయినవని మెన్నేని హరిత గారు తెలిపినారు. కావున ఇట్టి దస్తావేజుల పైగాని లేదా పై ప్రాపర్టీ పై గాని ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల వ్రాత పూర్వక ఆధారాలతో (7) రోజులలో క్రింది చిరునామాలో గల వారికి తెలుపగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో "TATA CAPITAL HOUSING FINANCE LTD" కరీంనగర్ బ్రాంచ్ వారు ప్రసీడుకాగలరు.

ఇట్లు: **సాన చంద్రమోహన్**
అడ్వకేట్ (TS/138/1995) ప్లాట్ నెం.303, శ్రీసాయి ఎవెన్యూ ముకరంపుర, కరీంనగర్.
సెల్ :9666077777, 9141499999

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నాక్రయింటు నుగూరి సంతోష్ S/o. సత్యనారాయణ R/o. రాంపూర్ కరీంనగర్ గారు కరీంనగర్ పట్టణంలోని రాంపూర్ ఏరియా , రెడ్డి కాలనీలో సర్వేనెం.846, ప్లాటు నెం.53 పార్ట్, విస్తీర్ణం: 285 చ.గ.ల ప్లాటును వెంకటరాజు మచ్చ S/o. మల్లేశం R/o. గ్రామం.చీలాపూర్ మం॥బెజ్జంకి , జిల్లా సిద్దిపేట గారి అగ్రిమెంట్ ఆఫ్ సేల్ కం GPA ఏజెంట్లయిన 1) గుంటుక రాజశేఖర్ S/o. కనకయ్య 2) నుగూరి సత్యనారాయణ S/o. ముత్యంగార్ల నుండి రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం.9596/2023 ద్వారా ఖరీదు చేసినారు. ఇట్టి ప్లాటుకు హద్దులు: తూర్పు: ప్లాటు నెం. 54, పడమర: ప్లాటు నెం. 53(పార్ట్) ఉత్తరం: ప్లాటు నెం. 48, దక్షిణం: 30 ఫీట్ల రోడ్. ఇట్టి ప్రాపర్టీ యొక్క ఒరిజినల్ రిజిష్టర్డ్ లింకు డాక్యుమెంట్ సవరణ దస్తావేజు నెం.892/2021 పోయినదని నుగూరి సంతోష్ గారు తెలిపినారు. కావున ఇట్టి దస్తావేజు పై గాని లేదా పై ప్రాపర్టీ పై గాని ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల వ్రాత పూర్వక ఆధారాలతో (7) రోజులలో క్రింది చిరునామాలో గల వారికి తెలుపగలరు. ఇట్టి డాక్యుమెంటు దొరికిన వారు అందజేయగలరు.

ఇట్లు: **కస్తూరి ప్రకాష్,** అడ్వకేట్
ఇ.నెం. 2-10-1292, జ్యోతినగర్, కరీంనగర్.
సెల్: 9985638238

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★ **I, Marampelly Srinivas** R/o. Nookapalle, Jagtial, T.G. Have changed my Surname as **MARAMPALLI SRINIVAS S/o MARAMPALLI MEENAIAH.**
NTK-00000

CHANGE OF NAME

★ **Bojja Gattu Mohan** S/o Venkaiah, H.no. 3-37, (v) Ashireddypelli, (m) Chandurthi Dist Rajanna Sircilla my Surname was changed as **Gattu Mohan S/o Venkaiah.**
NTK-00000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 91827 77571

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముకరంపుర, జూలై 8: నగరంలోని పలు ప్రాంతాల్లో ఏబీ స్విచ్, డీటీఆర్ బిగింపు పనులు చేపడుతున్నందున మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్-2 ఏడీఈ సుధీర్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మధ్యాహ్నం 2నుంచి 4.30గంటల వరకు వాసుదేవ కాలనీ, ఎర్రగుట్ట, భగత్ నగర్ ప్రాంతాల్లో, ఉదయం 9నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఉమెన్స్ డిగ్రీ కాలేజీ, కశ్మీర్ గడ్డ, ముకరంపుర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. అలాగే ఉదయం 9నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు 11కేవీ గంజ్ ఫీడర్‌లోని కమాన్ నుంచి హౌసింగ్ బోర్డు రోడ్డు, లక్ష్మీ నగర్‌లో కొంత ప్రాంతం, వాసవీ కాలనీ, రాఘవేంద్ర నగర్, వందన అపార్ట్‌మెంట్ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని టౌన్-1ఏడీఈ సాయినేని నరేందర్ పేర్కొన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

నగర వాసులకు సురక్షిత తాగునీరు

- ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- మేయర్ యాదగిరి సునీల్‌రావు

నగరపాలక సంస్థ ఫిల్టర్ బెడ్‌ను పరిశీలిస్తున్న మేయర్ యాదగిరి సునీల్‌రావు

కార్పొరేషన్, జూలై 8: ప్రస్తుత వర్షకాలంలో నగర ప్రజలకు ఎక్కడా ఇబ్బంది కలుగకుండా సురక్షితమైన మంచినీటిని సరఫరా చేస్తున్నామని, ఈ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు అన్నారు. వర్షకాలంలో వచ్చే కొత్త నీటిని సరైన పద్ధతిలో ఫిల్టర్ చేసి ఎంబీఆర్, రిజర్వాయర్లకు పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. సోమవారం మానేరు డ్యాం సమీపంలోని ఫిల్టర్ బెడ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నగర నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా స్టాండ్ బై మోటర్లు, జనరేటర్లను వినియోగించి పనులు చేపట్టాలన్నారు. అవసరమైన మోటర్లను రిపేర్ చేయించాలని అధికారులను ఆదేశించారు. దేశ వ్యాప్తంగా ప్రతి రోజు మంచినీటి సరఫరా చేస్తున్న గొప్ప నగరంగా కరీంనగర్‌కు పేరు వచ్చిందని, అలాంటి మంచి పేరును కాపాడేలా ప్రజలకు నీటిని సరఫరా చేయాలన్నారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ఫిల్టర్ బెడ్‌లో పలు అభివృద్ధి పనుల కోసం రూ.1.70 కోట్లతో టెండర్లు పిలిచిన పనులను ప్రారంభం చేయాలన్నారు. ఇప్పటికీ పనులు ప్రారంభించని కాంట్రాక్టర్‌కు నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. స్టాండ్ బై మోటర్లను సిద్ధం చేసుకొని చెడిపోయిన మోటర్లు ఉంటే వాటికి మరమ్మతులు చేయించాలన్నారు. ప్రస్తుతం మానేరు జలాశయంలో ఐదు టీఎంఎల నీరు ఉండడంతో ప్రజలకు రోజు తప్పి రోజు నీటిని సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. డ్యాంలోకి ఎనిమిది టీఎంసీల నీరు వచ్చాక మళ్లీ ప్రతి రోజూ నగర ప్రజలకు మంచినీటిని సరఫరా చేస్తామని తెలిపారు. డ్యాం నుంచి బూస్టర్ల ద్వారా ఫిల్టర్ బెడ్‌కు వచ్చిన రా వాటర్‌ను పూర్తిస్థాయిలో శుద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి రోజూ ల్యాబ్‌లో నీటిని పరీక్షించిన తర్వాతే ప్రజలకు సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. నీటి సరఫరాలో ఎలాంటి సమస్యలు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో డీఈ లచ్చిరెడ్డి, ఫిల్టర్ బెడ్ ఇన్‌చార్జి అజయ్, ఏఈ గట్టు స్వామి తదితరులు పాల్గొన్నారు.

పదవీ కాలం పూర్తి చేసుకున్న జడ్పీటీసీ, ఎంపీటీసీలను సన్మానించిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు

కార్యకర్తలకు అండగా ఉంటాం

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు

మానకొండూర్, జూలై 8: రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, బీఆర్ఎస్ పార్టీ అధికారంలో లేదని కార్యకర్తలు, నాయకులు అధైర్యపడొద్దని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు సూచించారు. అందరికీ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇటీవల పదవీ విరమణ చేసిన మండల జడ్పీటీసీ, ఎంపీటీసీలకు సోమవారం మానకొండూర్‌లోని బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీఆర్ ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు సన్మానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పదవీ కాలం ముగిసిన మండల జడ్పీటీసీ, ఎంపీటీసీలకు జీవీఆర్ శాలువా కప్పి జ్ఞాపికలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఆనంతరం జీవీ రామకృష్ణారావు మాట్లాడుతూ, రాజకీయాల్లో విరమణ అనేది ఉండదని, నిత్యం ప్రజాసేవ చేస్తూ ప్రజల్లో ఉండేవారికి మళ్లీ అవకాశాలు వస్తాయని గుర్తుచేశారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును గమనిస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ తెచ్చిన పార్టీగా బీఆర్ఎస్‌ను ప్రజలు ఎప్పుడూ మరచి పోరని, వచ్చే ఐదేళ్లలో రాష్ట్రంలో తిరిగి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమావ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు ఆడప శ్రీనివాస్, నియోజకవర్గ అధికార ప్రతినిధి శాతరాజు యాదగిరి, బీఆర్ఎస్ మహిళా విభాగం మండలాధ్యక్షురాలు బొంగోని రేణుక, ఊటూర్ పీఏసీఎస్ అధ్యక్షుడు ముద్దసాని ప్రదీప్‌రెడ్డి, ఆయా గ్రామాల నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబేద్కరిస్టులు ముస్లింల మధ్య చిచ్చుకు కాంగ్రెస్ కుట్ర

- కరీంనగర్ మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ జమీలుద్దీన్
- రాజేందర్‌రావు దిష్టిబొమ్మ దహనానికి బీఆర్ఎస్ మైనార్టీ నాయకుల యత్నం

తెలంగాణ చౌక్‌లో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు

కార్పొరేషన్, జూలై 8: జిల్లా పేరును మార్చాలంటూ కాంగ్రెస్ నాయకులు ముస్లింలు, అంబేద్కరిస్టుల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని కరీంనగర్ మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ జమీలుద్దీన్ అన్నారు. కాంగ్రెస్ నాయకుడు వెలిచాల రాజేందర్‌రావుకు అంబేద్కర్‌పై అభిమానం ఉంటే తన పేరును భీంరావుగా మార్చుకోవాలని సూచించారు. కరీంనగర్ పేరును మార్చాలన్న కాంగ్రెస్ నాయకుడు వెలిచాల రాజేందర్‌రావు వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం స్థానిక తెలంగాణ చౌక్‌లో బీఆర్ఎస్ మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆయన దిష్టిబొమ్మ దహనానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జమీలుద్దీన్ మాట్లాడుతూ, శతవసంతాల చరిత్ర కలిగిన చారిత్రక నగరం కరీంనగర్ పేరును మార్చాలని రాజేందర్‌రావు వ్యాఖ్యలు చేస్తుంటే, కాంగ్రెస్ పార్టీ పెద్దలు మౌనంగా ఉండడంలో ఆంతర్యం ఏమిటని నిలదీశారు. కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే కొత్తగా ఏర్పాటు చేసిన 23 జిల్లాల్లో ఏదైనా ఒక జిల్లాకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును పెట్టాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బండి సంజయ్ ఏజెంట్‌గా, పారాచూట్ లీడర్‌గా వచ్చిన రాజేందర్‌రావు సెక్యులర్ ఓట్లను చీల్చి బీజేపీకి లబ్ధి చేకూర్చారని ఆరోపించారు. ఆయన అసలు రూపం బయటపడడంతో ఇది నిజమైంది అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో లక్ష మంది మైనార్టీలు మూకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ అని నమ్మి ఓట్లేసి అండగా నిలబడితే, కరీంనగర్ పేరును మార్చాలనడం రాజేందర్‌రావు బుద్ధిహీనత్వానికి నిదర్శనం అన్నారు. జిల్లా ప్రజలకు ఆయన బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాజేందర్‌రావును కరీంనగర్‌లో తిరగకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ సెక్యులర్ పార్టీ అయితే రాజేందర్‌రావు చేసిన వ్యాఖ్యలపై తక్షణమే స్పందించి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మైనారిటీ నాయకులు షౌకత్, వాజిద్, ఫక్రుద్దీన్, ఇర్ఫాన్, అన్సారి, అస్మత్ అలీబేద్, మాజీద్ అలీ నవాజ్, షేక్ ఇర్ఫాన్, మున్వర్ ఖాన్, బాబా, జమ్మూ, అర్షద్, సాజిద్ ఖాన్, వలి, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల బాగోగులు పట్టించుకున్న నాయకులకే ఆదరణ

సన్మానం పొందిన ఎంపీపీ, ఎంపీటీసీలతో ఎంపీడీవో శ్రీవాణి, మాజీ జడ్పీటీసీలు, తదితరులు

శంకరపట్నం, జూలై 8: అధికారంలో ఉన్నప్పుడు ప్రజల బాగోగులు పట్టించుకున్న నాయకులకే ప్రజల్లో ఆదరణ ఉంటుందని ఎంపీడీవో శ్రీవాణి పేర్కొన్నారు. ఇటీవల పదవీకాలం ముగిసిన ఎంపీపీ ఉమ్మెంతల సరోజన, ఎంపీటీసీలకు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధులకు ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి ఉండాలన్నారు. ప్రజాసేవే పరమావధిగా భావించాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీలు బత్తిని శ్రీనివాస్‌గౌడ్, లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి ప్రసంగించారు. పదవీ కాలం ముగిసిన ఎంపీపీ సరోజనతో పాటు వైస్ ఎంపీపీ రమేశ్, ఎంపీటీసీలను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీవో బషీరుద్దీన్, సూపరింటెండెంట్ శ్రీధర్, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు తిరుపతి, మొగిలి, ఏపీవో శారద, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జీజీహెచ్ కరీంనగర్‌ను సందర్శించిన ఎన్‌హెచ్ఎం బృందం

విద్యానగర్, జూలై 8: నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్ఎం) ఢిల్లీ బృందం సోమవారం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కరీంనగర్‌ను తనిఖీ చేసింది. ఇండియన్ పబ్లిక్ హెల్త్ స్టాండర్డ్ (ఐపీహెచ్ఎస్) ప్రకారం కరీంనగర్ ప్రభుత్వ దవాఖాన 80 శాతం కంటే ఎక్కువ స్కోరు చేసింది. ఈ క్రమంలో దవాఖాన నుంచి అందిన నివేదిక ఆధారంగా ఎన్ హెచ్ ఎం బృందం బాధ్యులు పి. కన్నన్, దీపాలికౌశిక్ ఐపీహెచ్ఎస్ నిబంధనల ప్రకారం ఉన్నదా.. లేదా అనే అంశంపై పునర్‌పరిశీలన చేసేందుకు బృందం హాస్పిటల్‌ను సందర్శించి తనిఖీలు నిర్వహించింది. నిబంధనల ప్రకారం ఉన్నట్లయితే యథావిధిగా నడపడం, సదుపాయాలు, సిబ్బంది తక్కువగా ఉంటే అందుకనుగుణంగా తీసుకోవాల్సిన చర్యలు, కావాల్సిన నిధుల గురించి ఎన్‌హెచ్ఎంకు తనిఖీ బృందం నివేదిక ఇవ్వనుంది. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుజాత, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షీలా లక్ష్మీనారాయణ, ఆర్ ఎంవో డాక్టర్ నవీన, క్వాలిటీ కన్సల్టెంట్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

అల్ఫోర్స్‌లో 'కల్చరల్ ఫీయిష్టా'

- కేక్ కట్‌చేసిన విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి

చిన్నారులతో కలిసి కేక్ కట్ చేస్తున్న నరేందర్ రెడ్డి

కమాన్‌చౌరస్తా, జూలై 8 : అల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్ ఆధ్వర్యంలో నగరంలోని ఒక ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన 'కల్చరల్ ఫీయిష్టా' వేడుకలు ఆకట్టుకున్నాయి. ఇందులో భాగంగా, విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వీ నరేందర్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కళల ద్వారా ఆనందోత్సాహం, ఒత్తిడి నుంచి ఉపశమనం లభిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని ప్రతిభను ప్రదర్శించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం నరేందర్ రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని విద్యార్థి సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలి

రామడుగు, జూలై 8: విద్యార్థులు పుస్తకమే లోకంగా చదవాలని, ఈ వయస్సులో కేవలం చదువుపైన మాత్రమే దృష్టిని సారించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి.నరేందర్‌రెడ్డి సూచించారు. సోమవారం డా. వి.నరేందర్‌రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని రామడుగు మండలం గోపాల్‌రావుపేట అల్ఫోర్స్ హైస్కూల్, ప్రైమరీ స్కూల్‌తో పాటు వెదిరలోని అల్ఫోర్స్ ఇంటర్‌నేషనల్ స్కూల్‌లో విద్యార్థులు ఘనంగా సంబురాలు జరుపుకొన్నారు. గోపాల్‌రావుపేట అల్ఫోర్స్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన వేడుకల్లో నరేందర్‌రెడ్డి పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం పాఠశాలలో చదువుతున్న విద్యార్థితో కలిసి కేక్‌కట్ చేసి తినిపించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థుల నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళ మృతి

శంకరపట్నం, జూలై 8: ఈ నెల 5న పెద్దగుట్ట దాబా వద్ద కారు ఢీకొన్న ప్రమాదంలో తీవ్రగాయాలపాలైన కొత్తగట్టు గ్రామానికి చెందిన పల్లె రజిత(47) ఎంజీఎం దవాఖానలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. రజిత కొడుకు హరికృష్ణారెడ్డి ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్ మంద రాజేంద్రప్రసాద్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మారెడ్డి తెలిపారు.

విద్యుత్ ప్రజావాణికి 12 దరఖాస్తులు

ముకరంపుర, జూలై 8: ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ కరీంనగర్ సర్కిల్ కార్యాలయ పరిధిలో సోమవారం నిర్వహించిన విద్యుత్ ప్రజావాణిలో వినియోగదారులు 12దరఖాస్తులు సమర్పించారు. సర్కిల్ కార్యాలయంలో ఎస్ఈ వడ్లకొండ గంగాధర్ వినియోగదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. సర్కిల్ కార్యాలయంలో మూడు, కరీంనగర్ టౌన్ డివిజన్‌లో రెండు, కరీంనగర్ రూరల్ డివిజన్‌లో నాలుగు, హుజూరాబాద్ డివిజన్‌లో మూడు మొత్తం 12 దరఖాస్తులు స్వీకరించామని, సత్వర పరిష్కారం కోసం సంబంధిత సెక్షన్ కార్యాలయాలకు పంపించామని ఎస్ఈ తెలిపారు. కార్యక్రమంలో డీఈ విజేందర్ రెడ్డి, ఏడీఈలు స్వప్న, సురేశ్ కుమార్, వీణ, తదితరులు ఉన్నారు.

అద్వితీ, వివేకానందలో ఎన్నికల సందడి

డైరెక్టర్ అనుదీప్‌తో ఎన్నికల్లో విజయం సాధించిన విద్యార్థులు

కమాన్‌చౌరస్తా, జూలై 8: జిల్లా కేంద్రంలోని భగత్‌నగర్‌లో గల అద్విత ఇంటర్నేషనల్ స్కూల్, వివేకానంద విద్యానికేతన్‌లో విద్యార్థుల ఎన్నికల సందడి కనిపించింది. అద్విత ఇంటర్నేషనల్ పాఠశాలలో ఎన్నికలు పండుగలా సాగగా, ఈ సందర్భంగా హెడ్ గర్ల్, హెడ్ బాయ్ తదితర విభాగాలకు విద్యార్థులను ఎన్నుకున్నారు. అనంతరం పాఠశాల చైర్మన్ సొగాని కొమురయ్య, డైరెక్టర్ సొగాని అనుదీప్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ప్రజల వజ్రాయుధమని, దేశాభివృద్ధికి ఆయువు పట్టని పేర్కొన్నారు. చిన్నారుల్లో నాయకత్వ లక్షణాలు, భారత ప్రజాస్వామిక విలువలపై గౌరవాన్ని పెంపొందించే ఉద్దేశంతో ఈ కార్యక్రమ నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రహదారి మూసివేతపై చర్యలు తీసుకోండి

కార్పొరేషన్, జూలై 8: కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్ పరిధిలోని శ్రీ వేంకటేశ్వర కాలనీ, క్రిస్టియన్ కాలనీ, హుస్సేన్ నగర్, తమిళ కాలనీ, వినాయక నగర్, చాపల కాలనీల ప్రజలు కరీంనగర్-హైదరాబాద్ రాజీవ్ రహదారి మీదుగా ప్రయాణించకుండా తాత్కాలిక దిమ్మెలు ఏర్పాటుచేసి రహదారి మూసివేసిన విషయంపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని శ్రీ వేంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిందం నరసయ్య, బొంతల కల్యాణ్ చంద్ర సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దాదాపు పది సంవత్సరాలుగా తాత్కాలిక దిమ్మెలు ఇక్కడి ప్రాంతంలోనే పెడుతూ రహదారిపై ప్రయాణించకుండా ఆంక్షలు విధిస్తున్నారని పేర్కొన్నారు.

భారీగా రేషన్ బియ్యం పట్టివేత

తిమ్మాపూర్, జూలై 8: రెండు లారీల్లో భారీగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని రేణికుంట టోల్‌ప్లాజా వద్ద ఎల్ఎండీ పోలీసులు సోమవారం పక్కా సమాచారంతో పట్టుకున్నారు. ఎస్ఐ చేరాలు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపల్లి జిల్లాకు చెందిన గురువయ్య ధర్మారం మండలం నరసింహులపల్లి గుట్ట నుంచి సోమవారం తెల్లవారుజామున రెండు లారీల్లో 452.30 క్వింటాళ్ల బియ్యాన్ని గజ్వేల్‌కు తరలిస్తుండగా పక్కా సమాచారం అందుకున్న ఎల్ఎండీ ఎస్ఐ చేరాలు, బ్లూకోల్ట్స్ సిబ్బంది టోల్ ప్లాజా వద్ద వాటిని ఆపారు. అనంతరం తనిఖీ చేయగా పెద్ద ఎత్తున రేషన్ బియ్యం కనిపించడంతో లారీలను స్టేషన్‌కు తరలించారు. సివిల్ సప్లయ్ డీటీ వేణుగోపాల్, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి కరీంనగర్‌లోని ఎల్ఎంఎల్ గోదాంకు తరలించారు. పట్టుబడ్డ రేషన్ బియ్యం విలువ రూ.11 లక్షలు ఉంటుందని సివిల్ సప్లయ్ అధికారులు తెలిపారు.

వ్యాపారి ఆత్మహత్య

రాంనగర్ జూలై 8: నగరంలోని జ్యోతినగర్‌కు చెందిన ఫర్టిలైజర్ వ్యాపారి అల్కాపురి కాలనీలో క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి భార్య విజయ ఫిర్యాదు మేరకు.. జ్యోతినగర్‌కు చెందిన కట్కూరి రాజు కరీంనగర్ మండలం వల్లంపహాడ్‌లో ఫెర్టిలైజర్ షాపు నిర్వహిస్తున్నారు. ఆదివారం షాప్‌కు వెళ్లి వచ్చిన అతడు, సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. రాజు స్నేహితులైన జగదీశ్, వెంకటేశ్‌కు సమాచారం ఇవ్వగా, వారు టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసిన టూ టౌన్ పోలీసులు ఫోన్ నంబర్ లొకేషన్ ఆధారంగా సోమవారం ఉదయం అల్కాపురి కాలనీలో ఉన్నట్టు గుర్తించగా, జగదీశ్, వెంకటేశ్ అక్కడికి వెళ్లి వెతకగా ద్విచక్ర వాహనం కనిపించింది. సమీపంలో కుంట దగ్గర రాజు మృతదేహం పడి ఉండడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పంచనామా నిర్వహించారు. గతంలో కొనుగోలు చేసిన అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నిర్మాణ పనులు పూర్తికావడం లేదని తరచూ బాధపడుతుండేవాడని, అదే మనస్తాపంతో రాజు ఆత్మహత్యకు పాల్పడి